# చంద్రబాబు సేవా సంకల్ప్ అభియాన్

**మొదటి పేజీ తరువాయి...**

ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, రాజ్‌నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్‌లు ప్రసంగించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం సాధించిన ఆర్థిక, సాంకేతిక, ఆధ్యాత్మిక రంగాభివృద్ధిని, వికసిత్ భారత్ - 2047 లక్ష్యాన్ని నేతలు కొనియాడారు. ఈ సేవా సంకల్ప్ అభియాన్‌లో ప్రధాన ఆకర్షణగా కాశీ టూ వాద్‌నగర్ పవిత్ర బైక్ యాత్ర నిలిచింది. ప్రధాని మోదీ జన్మస్థలమైన వాద్‌నగర్‌ను, ఆయన కర్మభూమి అయిన కాశీతో అనుసంధానిస్తూ సాగే ఈ మోటార్ బైక్ ర్యాలీని రాజ్‌నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్, చంద్రబాబు నాయుడు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. 10 ప్రధాన నదుల పవిత్ర జలాలతో సాగే ఈ యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడమే కాకుండా, వివిధ రాష్ట్రాల్లో రాత్రిపూట బస చేస్తూ ప్రజలతో నేరుగా మమేకం కానున్నారు. నెల రోజుల పాటు సాగే ఈ అభియాన్ కాలంలో దేశవ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ప్రజలు, పార్టీ శ్రేణులు ఆశీర్వాద్ కా దియా పేరుతో దీపోత్సవాలు నిర్వహించనున్నారు. దీంతో పాటు ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన విభాగాలు, లఖ్‌పతి దీదీలు, డ్రోన్ దీదీల సన్మానాలు, వృక్షారోపణ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రజా సేవయే పరమావధిగా మోదీ సాగిస్తున్న 25 ఏళ్ల పాలనా పయనానికి ఈ అభియాన్ ఒక మకుటాయమానంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. కాశీ విశ్వనాథుని దివ్య సన్నిధిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అగ్రనేతలందరూ ఒకే వేదికపైకి వచ్చి ఈ సేవా సంకల్ప్ అభియాన్‌ను ప్రారంభించడం జాతీయ రాజకీయాల్లోనూ బహుళ ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమి ఐక్యతను చాటడమే కాకుండా, వికసిత భారత సాధనలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఒక పెద్ద వేదికగా ఉపయోగపడనుంది.

## యువ ప్రేమ జంట ఆత్మహత్య

### పెళ్లికి పెద్దలు నిరాకరణతో నూతిలో దూకి ఘాతుకం

(అనకాపల్లి - జయజయహే)

కే.కోటపాడు మండలంలో వికే.కోటపాడు మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ యువ జంటషాద ఘటన చోటుచేసుకుంది. ఓ యువ జంటకే.కోటపాడు మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ యువ జంట నూతిలో పడి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గురువారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. నూతిలో పడి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గురువారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. మృతులను డొంగల కన్నిక సత్యసాగర్ (16), షీలా అరుణ (16)గా గుర్తించారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. వీరిద్దరూ కొంతకాలంగా పరస్పరం ప్రేమించుకుంటున్నట్లు తెలుస్తోంది. వీరి వివాహానికి అరుణ తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో గతంలో పలుమార్లు ఇద్దరూ ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు వారిని తిరిగి తీసుకువచ్చి సంబంధిత పోలీస్ స్టేషన్లలో కౌన్సిలింగ్ ఇప్పించినట్లు చెప్పారు. ఇటీవల కూడా ఇద్దరూ ఇంటి నుంచి వెళ్లిపోయి కలిసి నివసిస్తున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 17న సత్యసాగర్ తండ్రి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, ఇద్దరూ నూతిలో పడి మృతి చెందినట్లు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులు వారి మరణాలపై తమకు ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు తెలిపారు. అలాగే సత్యసాగర్ రాసినట్లు పేర్కొన్న సూసైడ్ నోట్‌ను కుటుంబ సభ్యులు పోలీసులకు అందజేశారు. ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడంతో పాటు సాక్షుల వాంగ్మూలాలు, లభ్యమైన ఇతర ఆధారాలను సేకరిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

## అనలాగ్ పనీర్‌పై నిషేధం..?

**మొదటి పేజీ తరువాయి...**

భావించకూడదని ఆయన స్పష్టం చేశారు. గత కొన్ని నెలల్లో ఆహార భద్రత నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన వారికి లక్షకు పైగా నోటీసులు జారీ చేసినట్లు పున్వాని తెలిపారు. దాదాపు 5 వేల ఫుడ్ లైసెన్సులు సస్పెండ్ చేయగా, 600 మందికి పైగా అరెస్టులు, సుమారు 1900 కేసుల్లో శిక్షలు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. దాదాపు 33 వేల కేసుల్లో జరిమానాలు విధించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు తనిఖీలను పెంచడంతో నిబంధనల పాటింపు క్రమంగా మెరుగుపడుతోందని, ఉల్లంఘనల శాతం కూడా తగ్గుతున్నట్లు గుర్తించామని పున్వాని వెల్లడించారు. ఇక అనలాగ్ పనీర్ విషయంలో ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ అంశంపై అన్ని రాష్ట్రాలతో సెప్టెంబర్ 24న సమావేశం నిర్వహించనున్నట్లు పున్వాని తెలిపారు. రాష్ట్రాల నుంచి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత ఏకాభిప్రాయం ఏర్పడితే దేశవ్యాప్తంగా అనలాగ్ పనీర్‌పై నిషేధం విధించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. అనలాగ్ పనీర్‌లో పాలకు బదులుగా లేదా పాలలోని కొన్ని భాగాల స్థానంలో వెజిటబుల్ ఆయిల్స్, స్టార్చ్, ఎమల్సిఫయర్లు వంటి పదార్థాలను ఉపయోగిస్తారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాలు ఇప్పటికే దీనిపై చర్యలు తీసుకున్నాయని పున్వాని తెలిపారు. ఖీూూ× ఇప్పటికే చీజ్ అనలాగ్‌ను 'పనీర్' పేరుతో విక్రయించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ప్యాకేజ్డ్ ఫుడ్‌పై అధిక చక్కెర, ఉప్పు, కొవ్వు ఉన్న విషయాన్ని వినియోగదారులకు స్పష్టంగా తెలియజేసే హెచ్చరిక లేబుల్స్ అమలుకు ఇంకా కొంత సమయం పడుతుందని పున్వాని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపాదిత విధానంలో ఇటువంటి హెచ్చరికలను ఎరుపు రంగు హెక్సాగన్ గుర్తుల రూపంలో చూపించే అవకాశం ఉంది. అయితే తుది నిర్ణయం కోర్టు ప్రక్రియతో ముడిపడి ఉందని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ విడుదల, ప్రజల నుంచి అభిప్రాయాల స్వీకరణ, డబ్ల్యూటీఓ ప్రక్రియ, తయారీదారులకు ప్యాకేజింగ్ లేబుల్స్ మార్చుకునేందుకు సమయం ఇవ్వడం వంటి దశలు పూర్తి కావాల్సి ఉంటుంది. ఈ-కామర్స్, క్విక్-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో విక్రయించే ఆహార ఉత్పత్తులపై కూడా ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ దృష్టి సారించింది. సెప్టెంబర్ 30, 2026లోగా ఆన్‌లైన్‌లో ఉత్పత్తుల తయారీ తేదీ, గడువు తేదీ, ప్యాకేజింగ్ వివరాలు వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా చేయాలని గడువు విధించినట్లు పున్వాని తెలిపారు. ఆన్‌లైన్‌లో విక్రయించే ఆహార ఉత్పత్తులకు కూడా భౌతిక దుకాణాల్లో ఉన్నట్టే ఆహార భద్రత ప్రమాణాలు వర్తిస్తాయని ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ స్పష్టం చేసింది. ఆహార ఉత్పత్తులు కొనుగోలు చేసేటప్పుడు లేబుల్, తయారీ తేదీ, గడువు తేదీ, పదార్థాల వివరాలు పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు కూడా ఈ వివరాలు ముందుగానే కనిపించేలా మార్పులు తీసుకురానున్నారు.

## కారుమూరికి రిమాండ్

**మొదటి పేజీ తరువాయి...**

అనుమతించాలని కోరుతూ ఇటీవల సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు ఈనెల 17న కారుమూరిని కోర్టులో హాజరుపరచాలని ఆదేశాలిచ్చింది. దీంతో సిట్ అధికారులు ఇవాళ కారుమూరిని హాజరుపరిచారు. లిక్కర్ స్కాంలో వేల కోట్లు కొల్లగొట్టిన వైఎస్సార్సీపీ ముఠా మద్యం రవాణా కాంట్రాక్టులో కూడా దోపిడీకి తెగబడిందని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ప్రాథమికంగా గుర్తించింది. ఈ కుంభకోణంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది. ఈ స్కాంలో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు గుర్తించిన ఈడీ కొన్ని నెలల కిందట ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. కోస్తాంధ్రలో రవాణా వాహనాల కోసం సుదర్శన్ కన్‌స్ట్రక్షన్స్ అనే సంస్థతో సిగ్మా సంస్థ ఒప్పందం కుదుర్చుకుందని సిట్ తెలిపింది. ఈ సంస్థను నాటి మంత్రి, వైఎస్సార్సీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు రంగంలోకి దించారని తన కుమారుడు కారుమూరి సునీల్, కోడలు కీర్తి ఆ సంస్థతో మరో ఒప్పందం చేసుకున్నట్లు సృష్టించారని గుర్తించింది. పేరుకే సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ తప్ప నిర్వహణ మొత్తం కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీలే చూసుకున్నారని సిట్ దర్యాప్తులో తేలింది. ఈడీ విచారణలోనూ ఇదే వెల్లడైంది. రవాణ టెండర్లలో జరిగిన అవకతవకల వల్ల సుమారు రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకూ ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని సిట్ అంచనా వేసింది. కారుమూరి నాగేశ్వరరావు కుటుంబానికి సంబంధించిన కంపెనీ బ్యాంకు ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపుల్లో వ్యవహరించారని సిట్ అధికారులు భావిస్తున్నారు.

## ఎర్రవల్లి ఫామ్ హౌస్‌పై పంజా

**మొదటి పేజీ తరువాయి...**

తవ్వితీస్తున్నారు. ఈ గ్రౌండ్-లెవల్ ఆపరేషన్ అంతిమ లక్ష్యం.. ఫామ్‌హౌస్ కాంపౌండ్ వాల్ లోపల ఉన్నది కేవలం కేసీఆర్ చెబుతున్న పట్టా భూములు మాత్రమేనా లేక దళితులకు కేటాయించిన సీలింగ్, అసైన్డ్, ప్రభుత్వ కాలువల స్థలాలు ఏమైనా ఆక్రమణకు గురయ్యాయా అనే నిర్దిష్టమైన ప్రశ్నలకు చట్టబద్ధమైన సమాధానాలు రాబట్టడమే. క్షేత్రస్థాయి డిజిటల్ ల్యాండ్ సర్వే చేపట్టడానికి ముందు చట్టపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు, భూ సర్వే నిబంధనల ప్రకారం భూ యజమానులకు ముందస్తు నోటీసులు జారీ చేయడానికి అధికారులు లీగల్ కసరత్తు పూర్తి చేస్తున్నారు. అతి త్వరలోనే కేసీఆర్‌తో పాటు సంబంధిత ప్రతినిధులకు ఈ అధికారిక నోటీసులు అందనున్నట్లు సమాచారం.

**సిద్ధిపేట కలెక్టర్‌కు కీలక బాధ్యతలు**

ఈ పరిణామం రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతున్న ఆపరేషన్‌ను కేవలం రాజకీయ విమర్శల స్థాయి నుంచి రెవెన్యూ రికవరీ స్థాయికి తీసుకెళ్లింది. శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలు చూపించడమే కాకుండా, నెల రోజుల గడువు పెట్టి సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను బాధ్యుడిని చేయడంతో అధికారులు ఏమాత్రం ఉపేక్షించకుండా ఫైల్స్‌ను సిద్ధం చేస్తున్నారు. సర్వే నిర్వహణ సమయానికి భూ యజమానులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలోనే కొలతలు వేయాలని భావిస్తుండటంతో, ఎర్రవల్లి పరిసరాల్లో మునుపెన్నడూ ఉ త్కంఠ వాతావరణం నెలకొంది.

**రాజకీయమే అంటున్న బీఆర్ఎస్**

ప్రతిపక్ష హోదాలో ఉన్న కేసీఆర్‌ను రాజకీయంగా నిరోధించలేక, కాంగ్రెస్ ప్రభుత్వం పాత కక్షలతోనే నోటీసులు, విచారణల పేరుతో హడావుడి చేస్తోందని మండిపడుతున్నాయి. గత పదేళ్లలో లేని భూ సమస్యలు ఇప్పుడు కొత్తగా ఎలా ఊడిపడ్డాయని, ఇది తమ అధినేత మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు అధికార పక్షం ఆడుతున్న కక్షసాధింపు నాటకమని విమర్శిస్తున్నాయి. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై బురదజల్లడం కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని గులాబీ నేతలు స్పష్టం చేస్తున్నారు. 30 రోజుల కాలమితిలో రెవెన్యూ యంత్రాంగం ఇచ్చే డిజిటల్ సర్వే నివేదిక ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి తదుపరి చర్యలకు దిగుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఆక్రమణలో ఉన్నట్లు సర్వేలో తేలితే, వాటిని స్వాధీనం చేసుకుని దళితులకు పంపిణీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్ నెరవేరుతుందా లేదా ఈ వివాదం సుదీర్ఘ న్యాయపోరాటానికి దారితీస్తుందా అనేది రాబోయే కొద్ది రోజుల్లో తేలనుంది.

## డేటా సెంటర్ల రేస్

**మొదటి పేజీ తరువాయి...**

కొత్త నగరాల వాటా 10 శాతం (178 మెగావాట్లు) మాత్రమే ఉంది. 2030 చివరి నాటికి ఇది దాదాపు ఆరు రెట్లు పెరిగి 1.1 గిగావాట్లకు చేరుకుంటుందని నివేదిక అంచనా వేసింది. దేశీయంగా అంచనా వేసిన మొత్తం 5.65 గిగావాట్ల సామర్థ్యంలో వీటి వాటా 20 శాతానికి చేరుకోనుంది. అంటే ఈ కొత్త కేంద్రాలు ఏటా 58 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేయనున్నాయి. మరోవైపు, ప్రస్తుతం 12 శాతం వాటాతో (215 మెగావాట్లు) రెండో స్థానంలో ఉన్న చెన్నై, రాబోయే రోజుల్లో తన మార్కెట్ వాటాను కోల్పోనుంది. 2030 నాటికి చెన్నై సామర్థ్యం 582 మెగావాట్లకు చేరినప్పటికీ, వృద్ధి రేటు మాత్రం 28 శాతానికి మందగిస్తుందని నివేదిక పేర్కొంది.

**గ్లోబల్ దిగ్గజాల బిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్లు**

డేటా లోకలైజేషన్ నిబంధనలు, గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు భారత్‌పై చూపిస్తున్న ఆసక్తే ఈ విస్తరణకు ప్రధాన కారణం. గత 12 నెలల్లోనే ఈ కంపెనీలు భారత్‌లో 250 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులను ప్రకటించాయి. ఈ క్రమంలో విశాఖపట్నం, ధోలేరా(గుజరాత్) వంటి ప్రాంతాలు కొత్త డేటా సెంటర్ హబ్‌లుగా అవతరిస్తున్నాయి. రాబోయే నాలుగు ఏళ్లలోనే ఈ నూతన ప్రాంతాల్లో 232 మెగావాట్ల కొత్త సామర్థ్యం అందుబాటులోకి రానుంది. వైజాగ్‌లో గూగుల్ సంస్థ అదానీ గ్రూప్, భారతీ ఎయిర్‌టెల్‌లతో కలిసి 1 గిగావాట్ సామర్థ్యంతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తుండగా, మెటా ఇండియా సంస్థ సిఫీ టెక్నాలజీస్‌తో కలిసి 500 మెగావాట్ల ప్రాజెక్టును ప్లాన్ చేస్తోంది.

**హైదరాబాద్‌కు ఎందుకింత క్రేజ్?**

"హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున స్థలాలు లభ్యం కావడం, విద్యుత్, నీటి సరఫరా అవకాశాలు మెరుగ్గా ఉండటం, గ్లోబల్ కంపెనీల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో భాగ్యనగరం వేగంగా విస్తరిస్తోంది" అని టెక్నాలజీ కన్సల్టెన్సీ సంస్థ 'ౕూ2ూ× రిసెర్చ్' వ్యవస్థాపకుడు కాశ్యప్ కొంపెల్ల తెలిపారు. ఐటీ వాతావరణం, తక్కువ నిర్వహణ వ్యయం హైదరాబాద్‌ను డేటా సెంటర్లకు ఆదర్శవంతంగా మార్చాయని పిడబ్ల్యుసి (్రూఇజ) పార్ట్‌నర్ వినీష్ బావా పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా ఈ విస్తరణకు తోడ్పడుతున్నాయి. భారత్‌లో డేటా సెంటర్లను ఉపయోగించే విదేశీ క్లౌడ్ ఆపరేటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం కూడా 2016లోనే ప్రత్యేక డేటా సెంటర్ పాలసీని తీసుకువచ్చి ఈ రంగానికి ఊతాన్నిచ్చింది.

**ప్రధాన సవాలు విద్యుత్ సరఫరాయే!**

డేటా సెంటర్ల రంగం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, విద్యుత్ మౌలిక వసతుల కొరత సవాలుగా మారింది. ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వ్యవస్థ సరిపడా లేకపోవడం వల్ల విస్తరణకు అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ డేటా సెంటర్ల జోరు వల్ల డీజెల్ జనరేటర్ల తయారీ సంస్థలైన కమిన్స్ ఇండియా, కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్స్, స్టెర్లింగ్ గ్రీన్ పవర్ సొల్యూషన్స్‌కు కొత్త ఆదాయ మార్గాలు తెరుచుకోవడం విశేషం.

## మరో ఐదేళ్లు చంద్రశేఖరన్‌కే ఛాన్స్

**మొదటి పేజీ తరువాయి...**

భావించారు. అయితే గ్రూప్ ప్రయోజనాల దృష్ట్యా డైరెక్టర్ల బోర్డు ఈ పొడిగింపునకు ప్రాధాన్యం ఇచ్చింది. కాగా, చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని సవాలు చేసేందుకు నోయెల్ టాటా సిద్ధమవుతున్నట్లు కథనాలు వెలువడటం కార్పొరేట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**స్పష్టమైన నాయకత్వమే లక్ష్యం**

సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌లు గతంలోనే ఆయన పదవీకాలాన్ని ఐదేళ్లు పొడిగించాలని ఏకగ్రీవంగా సిఫార్సు చేశాయి. నామినేషన్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీ (ఎన్ఆర్‌సీ) కూడా దీనికి మద్దతు తెలిపింది. కానీ ఫిబ్రవరి 24, 2026న జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో ఒక సభ్యుడి వ్యతిరేకత వల్ల ఏకాభిప్రాయం కుదరలేదు. "కీలక ప్రాజెక్టులు అమలవుతున్న ఈ సమయంలో గ్రూప్ భవిష్యత్తు నాయకత్వంపై స్పష్టత ఉండటం ఉద్యోగులకు, ఇన్వెస్టర్లకు, భాగస్వాములకు ఎంతో ముఖ్యం" అని చంద్రశేఖరన్ గతంలో స్పష్టం చేశారు. ఆరు నెలల అనిశ్చితి తర్వాత ఎట్టకేలకు బోర్డు ఆయన నియామకానికి ఆమోదముద్ర వేసింది. చంద్రశేఖరన్ పదవీకాల పొడిగింపుతో పాటు టాటా సన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయన్న వార్తలతో గురువారం మార్కెట్లో టాటా గ్రూప్ స్టాక్స్ భారీగా పుంజుకున్నాయి. టాటా గ్రూప్ షేర్లు ఏకంగా 13.5 శాతం వరకు లాభాలను నమోదు చేశాయి.



## డిగ్రీ కళాశాలలో హిందీ దినోత్సవ వేడుకలు

చోడవరం, సెప్టెంబర్ 17, జయ జయహే

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. యస్ అనురాధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హిందీ విభాగాధిపతి డాక్టర్ యస్. సూర్యావతి, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ ఎమ్. రాజేశ్వరరావు, అకడెమిక్ కో ఆర్డినేటర్ డా. యస్. మల్లిబాబు, అధ్యాపకులు డా. సిహెచ్.జ్యోతి, డా. సిహెచ్ లక్ష్మి డా. లక్ష్మి మంగమ్మ, వెంకటేశ్, నారాయణ, మాల్యాద్రి, షర్మిల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష ప్రాముఖ్యత, భారతదేశంలో హిందీ భాష పాత్ర, జాతీయ సమైక్యతలో హిందీ ప్రాధాన్యత తదితర అంశాలపై మాట్లాడారు. హిందీ భాషా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. హిందీ భాషను విద్యార్థులు అభ్యసించడం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలతో సులభంగా అనుసంధానం ఏర్పడుతుందని, భాషా వైవిధ్యంలో ఐక్యతను పెంపొందించడంలో హిందీ కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. హిందీ లో ప్రతిభ కనబరచని విద్యార్థులకు ఈ సందర్భంగా నగదు పురస్కారాలు అందజేశారు.

## ఇక భారీ వర్షాలు..!

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశవ్యాప్తంగా వాతావరణ సరళి మళ్లీ మారుతోంది. రానున్న కొన్ని రోజుల పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో విస్తారంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. అండమాన్ నికోబార్ దీవులు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో వర్షపాతం తీవ్రత మరీ ఎక్కువగా ఉండనుందని అధికారులు స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశంలోనూ రాబోయే రోజుల్లో వానల తీవ్రత పెరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 19 నుంచి 22వ తేదీ మధ్య పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రోజుల్లో వర్షాలు మరింత ఊపందుకునే అవకాశం ఉ ఒడటంతో చేతికొచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో రాబోయే వారం రోజుల్లో వానలు ఉధృతంగా పడే అవకాశాలున్నాయి. పశ్చిమ మధ్యప్రదేశ్‌లో సెప్టెంబర్ 18, 19 తేదీల్లో, తూర్పు మధ్యప్రదేశ్‌లో సెప్టెంబర్ 17, 18 తేదీల్లో భారీ వర్షాలు పడవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో సెప్టెంబర్ 19 నుంచి 22 మధ్య చాలా ప్రాంతాల్లో వర్షాలు పడతాయని, సెప్టెంబర్ 20 నుంచి 22 వరకు అత్యంత భారీ వర్షపాతం నమోదు కావచ్చని అధికారులు తెలిపారు. అటు తూర్పు భారతదేశంలో ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు కూడా తడిసిముద్ద కానున్నాయి. ఒడిశాలో సెప్టెంబర్ 19 నుంచి 22 మధ్య ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడనున్నాయి. ఉత్తర భారతదేశంలో జమ్ముకశ్మీర్, లద్ధాఖ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయి. ఈశాన్య భారతంలో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర రాష్ట్రాల్లో సెప్టెంబర్ 19 వరకు భారీ వర్ష హెచ్చరికలు అమల్లో ఉన్నాయి.

**ఇప్పటికీ 15 శాతం వర్షపాతం లోటు!**

ఈ ఏడాది జూన్ 4న ప్రారంభమైన నైరుతి రుతుపవనాల సీజన్‌లో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు సాధారణ వర్షపాతం కంటే తక్కువ వానలే పడ్డాయి. సెప్టెంబర్ 16 నాటికి సాధారణంగా 801.5 ఎంఎం వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 682 ఎంఎం మాత్రమే నమోదైంది. అంటే దేశవ్యాప్తంగా దాదాపు 15 శాతం వర్షపాతం లోటు నెలకొంది. ఎల్‌నినో ప్రభావం దీనికి కారణం అని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. రాబోయే ఏడు రోజుల్లో కురిసే వర్షాలు ఈ లోటును కొంతవరకు భర్తీ చేయడానికి తోడ్పడతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.



## అత్తాకోడళ్లు దుర్మరణం

**మొదటి పేజీ తరువాయి...**

కుటుంబంతో పాటు విశాఖలోని ఆయన బంధుమిత్రులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. జీటీ ప్రసాద్, ఆయన భార్య, కోడలు నేహా కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ప్రయాణంలో ఉండగా కారు నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ప్రసాద్ భార్య , ఆమె కోడలు నేహా తీవ్రగాయాలపాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. కారు నడుపుతున్న డ్రైవర్‌కు కూడా తీవ్ర గాయాలు కావడంతో స్థానిక పోలీసులు అతడిని తక్షణమే మెల్‌బోర్న్‌లోని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం డ్రైవర్ అక్కడ అత్యవసర చికిత్స పొందుతున్నాడు. ప్రసాద్ గాయాలతో ప్రాణాలు దక్కించుకున్నారు. జీటీ ప్రసాద్ తన కళ్ల ముందే భార్య, కోడలు రక్తం ఓడుతూ ప్రాణాలు విడవడం చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక వైపు కుటుంబంలో శుభకార్యం జరుగుతోందన్న సంతోషం, మరోవైపు కొన్ని క్షణాల్లోనే భార్య, కోడలు దూరమయ్యారనే వార్త ఆయనను కోలుకోలేని దెబ్బతీసింది. సమాచారం అందుకున్న మెల్‌బోర్న్ స్థానిక పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు. వాహన సాంకేతిక లోపమా లేక డ్రైవర్ నిర్లక్ష్యమా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాద వార్త విశాఖపట్నానికి చేరగానే స్థానిక క్రికెట్ వర్గాలు, నగర ప్రజలు తీవ్ర తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గతంలో వైజాగ్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా జీటీ ప్రసాద్ క్రీడా రంగానికి విశేష సేవలు అందించారు. దీంతో విశాఖలోని క్రికెట్ ప్రతినిధులు, ప్రముఖులు, బంధువులు షాక్‌కు గురయ్యారు. ఆస్ట్రేలియాలోని న్యాయపరమైన ప్రక్రియలు, పోస్టుమార్టం , విదేశాంగ శాఖ నిబంధనల పూర్తికి సమయం పడుతుండటంతో, మృతదేహాలను విశాఖపట్నం తరలించడానికి దాదాపు 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. భారత విదేశాంగ శాఖ అధికారులతో పాటు ఆస్ట్రేలియాలోని తెలుగు సంఘాలు మృతదేహాలను త్వరితగతిన స్వదేశానికి పంపేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాయి.

# ఘనంగా కందుల దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు






## దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేసిన మంత్రి

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

నిడదవోలు పట్టణంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి దుర్గేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిడదవోలులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో బైక్‌లపై ర్యాలీగా తరలివచ్చి పట్టణంలోని ప్రధాన మార్గాల మీదుగా ఉత్సాహంగా ప్రదర్శన నిర్వహించారు. పార్టీ జెండాలు, కేరింతలతో ర్యాలీ సాగడంతో నిడదవోలు పట్టణంలో సందడి నెలకొంది. దివ్యాంగుడికి అండగా మంత్రి దుర్గేష్ పుట్టినరోజు వేడుకల్లో మరో ముఖ్యమైన కార్యక్రమంగా మంత్రి కందుల దుర్గేష్ దివ్యాంగుడికి ట్రైసైకిల్‌ను అందజేశారు. దివ్యాంగుడి అవసరాలను గుర్తించి ట్రైసైకిల్ అందించడం కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రి కందుల దుర్గేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు



## మారికవలస గురుకులం విద్యార్థుల అభిమతాన్ని అమలు చేయాల్సిందే: గంటా

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17: (జయ జయహే)**

మారికవలస గురుకులంలో విద్యార్థులను తిరిగి చేర్చుకునే అంశంలో ఎలాంటి ఆలోచనకు తావు లేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంవీపీ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన్ను కలిశారు. 9, 10 తరగతులు సరిగా జరగడం లేదని, విద్యార్థులకు టీసీ లు ఇచ్చి పంపేస్తున్నారని ఫిర్యాదు చేశారు. మారికవలసలోని బాలికల గురుకులానికి తరలించిన 238 మంది 5 నుంచి 8 తరగతుల విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని చెప్పారు. దీనిపై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సి.ఓ.ఈ) ప్రిన్సిపాల్ అప్పలరాజు బాలికల గురుకులం ప్రిన్సిపాల్ గణపతి నాయుడిని పిలిపించి గంటా వివరణ తీసుకున్నారు. గురుకులంలో తిరిగి చేరతామని 298 మంది లేఖలు ఇచ్చారని.. ఇందులో 5 నుంచి 8 తరగతుల విద్యార్థులు 238 మందిని బాలికల గురుకులంలో కొత్తగా నిర్మించిన బ్లాక్ లోకి తరలించి విద్యాబోధన చేస్తున్నామని వారు తెలిపారు. సి.ఓ.ఈ.లో కొత్తగా నిర్మిస్తున్న బ్లాక్ అందుబాటులోకి వచ్చిన తర్వాత 9, 10 తరగతుల విద్యార్థులకు వసతి సమస్య ఉండదన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో గంటా ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా గతంలో ఇచ్చిన హామీని నూరు శాతం అమలు చేయాలని, వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ తో కలిసి మారికవలస బాలిక, బాలుర గురుకులాలను సందర్శిస్తానని విద్యార్థులు తల్లిదండ్రులకు గంటా హామీ ఇవ్వడంతో వారు సంతృప్తి చెందారు.




## మైనర్లకు వాహనాలు ఇచ్చే ముందు..ఆలోచించండి

**విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**

**విజయనగరం జయజయహే**

పిల్లల చదువు, భవిష్యత్ పై శ్రద్ధ చూపే తల్లిదండ్రులు వారికి వాహనాలిచ్చి జీవితాలను అగాధంలోకి నెడుతున్నారని మైనర్లకు వాహనాలు ఇచ్చే ముందు ఆలోచించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పేర్కొన్నారు . గురువారం జిల్లా పోలిసు ప్రత్యేక డ్రైవ్ లో పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులకు,వాహనాల యజమానులకు రహదారి భద్రతపై కౌన్సిలింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ చేపట్టి 60 మోటారు సైకిళ్ళను సీజ్ చేసినట్లు తెలిపారు. మైనర్లుకు డ్రైవింగు లైసెన్సు ఇవ్వకపోవడానికి మానసిక పరిపక్వత కారణమన్నారు. సాధారణంగా మైనర్లు వాహనం నడపడంలో అత్యుత్సాహంతో అజాగ్రత్తగా, ప్రమాదకరంగా నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు . ప్రమాదాలు ఎవ్వరికీ చెప్పి రావని వాహనదారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణమవుతుందని గ్రహించాలన్నారు. వాహనాల డిజైన్లో మార్పులు చేయడం, వాటి సైలెన్సర్లును తొలగించి, శబ్ద కాలుష్యంకు పాల్పడడం నేరమన్నారు. ప్రతీ ఒక్కరూ నిబంధనలకు లోబడి, రహదారి భద్రత నియమాలు పాటిస్తూ, వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలు జరగవన్నారు. రహదారి మీద ప్రయాణించాలంటే మనతోపాటు ఇతరుల భద్రతకు మనమే బాధ్యత వహించాలన్నారు. వాహనాలకు సకాలంలో ఇన్సూరెన్సు చేయి'స్తే ప్రమాదాలు జరిగినపుడు ఆదుకుంటుందని లేదంటే బాధితులకు సొంత సొమ్మును చెల్లించాల్సి వస్తుందన్నారు. చట్టాన్ని మనం గౌరవిస్తే - చట్టం మనల్ని కాపాడుతుందని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం పోలీసుల అభిమతం కాదని, రహదారి భద్రతలో భాగంగానే చేస్తున్నామన్న విషయాన్ని గమనించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ఎస్.రాము మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, మైనర్ డ్రైవింగు, ట్రిపుల్ రైడింగులో పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దీపాలతో మోదీకి గంటా శుభాకాంక్షలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17:(జయ జయహే)**

ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో దీపాలు వెలిగించారు. దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలబెట్టిన మోదీని గౌరవించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యతగా పేర్కొన్నారు. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులంతా మోదీ పుట్టినరోజున పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, చెట్టిపల్లి గోపీ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కోరాడ రమణ, గాడు తాతి నాయుడు, పాసి త్రినాథ్, మండా రమేష్, సీహెచ్. శ్రీను, కారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్పం కార్యక్రమం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు నిడదవోలులో సేవా సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా "ఐ లవ్ యూ నిడదవోలు" ప్రాంతంలో భారీ జనసందోహం మధ్య దీపాలు వెలిగించి, కేక్ కట్ చేసి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, యువ మోర్చా అధ్యక్షులు సన్నిధి శ్రీనివాస్, ఛత్రపతి శివాజీ ధర్మరక్షణ సేవా సమితి అధ్యక్షులు ముదునూరి వెంకట కిషోర్ రాజు, బీజేపీ వైస్ ప్రెసిడెంట్ మీసాల గణేష్, యువ మోర్చా వైస్ ప్రెసిడెంట్ కడిమి మణికుమార్, టౌన్ సెక్రటరీ అక్కిరెడ్డి దుర్గారావు, మాజీ సెక్రటరీ లకోజి సాయి, బండి సత్యనారాయణ, తోరం జే. శ్రీనివాస్, దేవన పాపారావు, మొక్కరాల సుదీప్, రాజా రామ్మోహన్ రాయ్, గుడ్ల గోవిందు, ఏబీవీపీ అధ్యక్షుడు గుడ్ల మోక్ష తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బీజేపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## పోలీస్ స్టేషన్‌లో కొలువుదీరిన గణనాథుడికి ఘనంగా నిమజ్జనం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

గణపతి నవరాత్రుల సందర్భంగా నిడదవోలు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహానికి గురువారం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఎస్ఐ.జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటలకు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఎస్ఐ.జగన్ మోహన్ రావుతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీ వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది "గణపతి బప్పా మోరియా" అంటూ భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఈ నిమజ్జన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన మళ్ళ

**తాడేపల్లి (జయ జయహే)**



తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వై. యస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ విశాఖ జిల్లా లో పార్టీ సంస్థాగత నిర్మాణంలో మొదటి స్థానంలో ఉన్నందుకు మళ్ళ విజయ ప్రసాద్ ని వై యస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. రానున్న జీవీఎంసీ ఎన్నికలు లో పశ్చిమ నియోజకవర్గం నుండి ఆర్థిక, సామాజిక, రాజకీయ సమీకరణలకు అనుగుణంగా (గెలుపు గుర్రాలకు) టిక్కెట్లు ఇచ్చి నియోజకవర్గం నుండి ఎక్కువ మందిని కార్పొరేటర్లు ను గెలిపించుకునే విధంగా ఇప్పుడు నుంచే ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు

## హజ్ యాత్ర కు మహిళలకు మెహ్రాం విభాగంలో 500 సీట్లు కేటాయింపు

### ఈనెల 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

### మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**అమరావతి,సెప్టెంబరు17 (జయ జయహే )**



హజ్--2027 యాత్రకు సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకునేందుకు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ఏర్పాట్లను పూర్తి చేసిందని మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెహ్రాం విభాగం కింద 500 హజ్ సీట్లనుకేటాయించేందుకు అవకాశం కల్పించించినట్లు గురువారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మెహ్రాం తోడుగా హజ్ యాత్రకు వెళ్లాలనుకున్నప్పటికీ, పాస్‌పోర్ట్ లేదా ఇతర కారణాల వల్ల గతంలో దరఖాస్తు చేసుకోలేక పోయిన అర్హత కలిగిన మహిళా యాత్రికులకు ఈ ప్రత్యేక కేటగిరీ ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈనెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. అక్టోబర్ 7వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణ తుది గడువుగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించిందని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా యాత్రికులు ఒఒఒ.ష్ఘుయిఎశీఎఎఙవవ.స్త్రశీజ.ఱఅ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులందరూ హజ్--2027 యాత్రకు సంబంధించిన నిబంధనలు,అర్హతలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ అవకాశాన్ని రాష్ట్రానికి చెందిన, అర్హత కలిగిన మహిళా హజ్ యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.



## జడ్యాడ దళితులపై అగ్రవర్ణాల దాడి

### పాత కక్షలతో పగపట్టి దారుణ కాండ

### టెక్కలి ఆసుపత్రులో క్షతగాత్రులు

**టెక్కలి సెప్టెంబర్ 17 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం కొత్త అగ్రహారం పంచాయితీ జడడ్యాడ గ్రామంలో ఆ గ్ర కులానికి చెందిన కొంతమంది పాత కక్షలతో పగబట్టి గురువారం రాత్రి కర్రలు ఇనుప రాడ్లతో జడ్యాడ గ్రామ దళిత యువకులైన రాకోటి సురేష్, తలసముద్రం వసంతరావు, రాకోటి రాఖి, రాకోటి ఈశ్వరరావు లను దారి కాచి అతి దారుణంగా దాడి చేశారు. రాత్రివేళ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో స్థానిక దళితులు రాకోటి రమేష్ తదితరులు తీవ్ర ఆందోళనకు గురై 108 వాహనానికి ఫోన్ చేయడంతో క్షతగాత్రులను టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యశీ అందిస్తున్నారు, జరిగిన సంఘటనపై నందిగాశీ పోలీసులు స్పందించి బుధవారం రాత్రి నుంచి జద్యడా లో పోలీస్ పహరా నిర్వహిస్తున్నారు. దాడి చేసిన వారిలో కె హరినాథ్,కె నరేష్, హనుమంతు శివకుమార్, కొర్ల ప్రసాద్, హనుమంతు లోకేష్, హనుమంతు నరేష్, గండేటి ప్రవీణ్ కుమార్, కూన కార్తీక్, తమ్మీ నాన శాంతారావు, తదితరులు ఉన్నారని స్థానిక దళితులు తెలిపారు ,ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే న్యాయం చేసి రక్షణ కల్పించాలని గ్రామ దళితులు కోరుతున్నారు.



## కాణిపాకం వినాయకుడికి శ్రీకాళహస్తి దేవస్థానం పట్టు వస్త్రాల సమర్పణ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17, జయ జయహే**

శ్రీకాళహస్తి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కాణిపాకం దేవస్థానం ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తి దేవస్థానం ఈఓ శ్రీ బి.కె. వెంకటేశులు, చైర్మన్ శ్రీ కె. సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా కాణిపాకం దేవస్థానం ఈఓ శ్రీ పి. కిషోర్, ఆలయ చైర్మన్ తదితరులు శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతినిధులను ఆహ్వానించి పట్టు వస్త్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, విజయమ్మ, హైమావతి, పగడాల మురళి, ఈఈ శ్రీనివాసరాజు, ఏఈఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది పోలీస్ స్టేషన్ల రికార్డులు రిసెప్షన్ కౌంటర్ లాకప్ గదులను ఆయన పరిశీలించడం జరిగింది పెండింగ్ కేసుల పురోగతి స్టేషన్ నిర్వహణ తీరుపై అధికారులతో ఆయన సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేయడం జరిగింది పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లు పాత నేరస్తులు కదలికలపై నిరంతరం కన్నేసి ఉంచాలని శాంతి భద్రతలకు యవజాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు రద్దీ ప్రాంతాలు సున్నితమైన ప్రాంతాల్లో విజిబుల్ పోలింగ్ పెంచాలని రాత్రి వేళలో పెట్రోలింగ్ ముమరం చేసి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని పట్టణంలోని ప్రధాన కూడళ్ళు వీధుల్లో నిఘా నేత్రాలను మరింత బలోపేతం చేయాలని వ్యాపార సంస్థలు మరియు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని మహిళలు యువతల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ వినియోగంపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరికి స్పష్టత ఉండేలా చూడాలని ఆయన పేర్కొన్నారు రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు పట్ల ప్రజలకు అప్రమత్తం చేయాలని సైబర్ ఫిర్యాదులు రాగానే తక్షణమే స్పందించే బాధ్యతలకు న్యాయం చేయాలని స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజల్లో పోలీసు వ్యవస్థ పై ఉన్న నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ సీఐ జి ప్రేమ్ కుమార్ ఎస్సైలు షేక్ జిలాని వెంకటేశ్వరరావు భాస్కరరావు మరి స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 19న పట్టాల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు

**జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, జయ జయహే**



ఈ నెల 19న ముఖ్యమంత్రి విశాఖ పర్యటన నేపథ్యంలో ఏయూ గ్రౌండ్స్‌లో 26 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, కన్వేయన్స్ డీడ్ల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి తెలిపారు. ఏయూ గ్రౌండ్స్‌లో వేదిక, భద్రత, ట్రాఫిక్, పార్కింగ్, లబ్ధిదారుల రాకపోకలు, తాగునీరు, వైద్య సదు-పాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. సభ అనంతరం పట్టాల పంపిణీ వేగంగా జరిగేలా నియోజకవర్గాలు, వార్డుల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులు ముందుగానే ఏయూ గ్రౌండ్స్‌కు చేరుకుని, తమకు కేటాయించిన కౌంటర్ల వద్ద పట్టాలు, డీడ్లను స్వీకరించాలని సూచించారు. భద్రత, ట్రాఫిక్, పార్కింగ్ మార్గదర్శకాలను పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జాయింట్ కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ కోరారు.

# చమురు మంటలతో దేశానికి ఆర్థిక పరీక్ష

(సి.హెచ్.పి)

**అంతర్జాతీయ ముడిచమురు ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థకు మరో పరీక్షగా మారుతోంది. సెప్టెంబర్ 14న బ్రెంట్ ముడిచమురు ధర సుమారు 3 శాతం పెరిగి బ్యారెల్‌కు 107.81 డాలర్లకు చేరింది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరా మార్గాలపై దాడులు, సముద్ర రవాణాకు ఎదురవుతున్న భద్రతా సమస్యలు అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితిని పెంచుతున్నాయి. చమురు ధరల పెరుగుదల ఎక్కువ కాలం కొనసాగితే దాని ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థలోని అనేక రంగాలపై పడే అవకాశం ఉంది.**




భారత్‌కు ఈ పరిణామం ప్రత్యేకంగా సవాలుగా మారడానికి ప్రధాన కారణం చమురు దిగుమతులపై అధిక ఆధారపడటం. దేశీయ ముడిచమురు అవసరాల్లో దాదాపు 89 శాతం దిగుమతుల ద్వారానే సమకూరుతోంది. 2024--25లో దిగుమతి ఆధారితత 89.44 శాతంగా నమోదైంది. 2025--26లో కూడా అది సుమారు 88.7 శాతంగా ఉన్నట్లు తాజా సమాచారం సూచిస్తోంది. అంటే అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరిగిన ప్రతిసారీ భారతదేశం అధిక విదేశీ మారకద్రవ్యాన్ని వెచ్చించాల్సి ఉంటుంది.

దేశంలో ముడిచమురు వినియోగం కూడా భారీ స్థాయిలో ఉంది. 2025లో భారత చమురు వినియోగం రోజుకు సుమారు 56.4 లక్షల బ్యారెళ్లకు చేరింది. ఇంత పెద్ద వినియోగానికి దాదాపు 89 శాతం దిగుమతులపై ఆధారపడటం ఆర్థికంగా ఒక నిర్మాణాత్మక బలహీనత. అంతర్జాతీయ ధరలు పెరిగితే దిగుమతి బిల్లు పెరుగుతుంది; దాంతో వాణిజ్య లోటు, కరెంట్ ఖాతా లోటు, రూపాయి విలువపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉంటుంది.

చమురు ధరల ప్రభావం కేవలం పెట్రోల్, డీజిల్ ధరలకే పరిమితం కాదు. రవాణా ఖర్చులు పెరిగితే వ్యవసాయ ఉత్పత్తుల నుంచి పారిశ్రామిక వస్తువుల వరకు అనేక రంగాల వ్యయాలు పెరుగుతాయి. ఇప్పటికే ఆగస్టు 2026లో టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం 9.92 శాతానికి చేరింది. ఇందులో ఇంధనం, విద్యుత్ విభాగ ధరలు 22.93 శాతం, పెట్రోలియం, సహజవాయువు ధరలు 34.41 శాతం పెరగడం ఆందోళన కలిగించే అంశం.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి సమతుల్య విధానం అవసరం. చమురు ధరల భారాన్ని పూర్తిగా వినియోగదారులపై మోపితే ద్రవ్యోల్బణం మరింత పెరిగే ప్రమాదం ఉంది. అదే సమయంలో పన్నుల ఆదాయాన్ని గణనీయంగా తగ్గించడం ప్రభుత్వ ఆర్థిక స్థిరత్వంపై ఒత్తిడి పెంచవచ్చు. కాబట్టి కేంద్రం, రాష్ట్రాలు ఇంధన పన్నుల విషయంలో సమన్వయంతో వ్యవహరించాలి. అవసరమైతే తాత్కాలిక ఉపశమన చర్యలు చేపట్టాలి; కానీ దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతినకుండా చూడాలి.



భారత్ ఇప్పటికే చమురు దిగుమతులను దాదాపు 40 దేశాలకు విస్తరించడం ద్వారా ఒకే ప్రాంతం లేదా ఒకే సరఫరాదారుపై ఆధారపడే ప్రమాదాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. అయినప్పటికీ సరఫరా అంతరాయాల సమయంలో దేశానికి రక్షణగా నిలిచే వ్యూహాత్మక చమురు నిల్వల సామర్థ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం విశాఖపట్నం, మంగళూరు, పాడూర్‌లో కలిపి సుమారు 53.3 లక్షల టన్నుల వ్యూహాత్మక నిల్వ సామర్థ్యం ఉంది.

అయితే శాశ్వత పరిష్కారం నిల్వలు పెంచడంలో మాత్రమే లేదు. దేశీయ చమురు, సహజవాయువు అన్వేషణను వేగవంతం చేయడంతో పాటు సౌర, పవన, హరిత ఇంధనాల వినియోగాన్ని విస్తరించాలి. విద్యుత్ వాహనాల స్వీకరణను వేగవంతం చేయాలి. ముఖ్యంగా ప్రజా రవాణాను బలోపేతం చేయడం ద్వారా వ్యక్తిగత వాహనాలపై ఇంధన ఆధారితతను తగ్గించవచ్చు.

ప్రపంచ చమురు మార్కెట్‌ను భారత్ నియంత్రించలేకపోవచ్చు. కానీ ఆ మార్కెట్‌లో వచ్చే ప్రతి ప్రకంపన భారత కుటుంబ బడ్జెట్‌ను, ద్రవ్యోల్బణాన్ని, రూపాయిని ఎంతగా ప్రభావితం చేయాలో మాత్రం భారత్ నిర్ణయించగలదు. తాత్కాలిక ధరల నియంత్రణ కంటే దిగుమతి ఆధారితతను తగ్గించడం, ప్రత్యామ్నాయ ఇంధనాలను విస్తరించడం, వ్యూహాత్మక నిల్వలను పెంచడం, ప్రజా రవాణాను బలోపేతం చేయడం వంటి దీర్ఘకాలిక చర్యలే నిజమైన ఆర్థిక రక్షణ. చమురు మంటను ఆర్పడం కంటే, ఆ మంట మన ఆర్థిక వ్యవస్థను తాకకుండా బలమైన రక్షణ కవచాన్ని నిర్మించడమే అసలైన విధాన విజయం

# ఉద్యోగాల నుంచి ఉపాధి విప్లవం వైపు అడుగులు

(ప్రతాప్)

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన 10,060 ప్రభుత్వ ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ రాష్ట్ర యువతలో కొత్త ఆశలను, ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది. నాలుగు దశల్లో ఉద్యోగ నియామకాలను చేపట్టేందుకు రూపొందించిన ఈ ప్రణాళిక ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయడానికి స్పష్టమైన కార్యాచరణ సిద్ధమైంది. ఉన్నత విద్యాశాఖలోని 1,523 పోస్టులతో ప్రారంభమైన నియామక ప్రక్రియ, తదుపరి దశల్లో వేలాది పోస్టుల భర్తీకి విస్తరించనుంది. సెప్టెంబర్ 15న 3,231 పోస్టులకు, అక్టోబర్ 15న మరో 2,311, 2,995 పోస్టులకు ప్రకటనలు వెలువడనున్నాయి. మొత్తం 10,060 పోస్టుల భర్తీ యువతకు ప్రభుత్వ సేవల్లో ప్రవేశించే విలువైన అవకాశాన్ని అందించనుంది.**




ఉద్యోగాల నియామకానికి ముందుగానే తేదీలను ప్రకటించడం వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు తమ ప్రణాళికను మరింత క్రమబద్ధంగా రూపొందించుకోవచ్చు. ఏపీపీఎస్సీ, పోలీసు నియామక మండలి, ఉపాధ్యాయ నియామకాలు, వివిధ శాఖల ద్వారా జరిగే నియామకాలు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, ప్రతిభావంతులైన యువతకు సేవా అవకాశాలను కల్పిస్తాయి.

అయితే ఉపాధి అంటే ప్రభుత్వ ఉద్యోగాలతో మాత్రమే పరిమితం కాదు. ఈ దిశగా రాష్ట్రంలో పరిశ్రమలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు, అంకుర సంస్థలు, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలకు ప్రాధాన్యం పెరగడం సంతోషకరమైన పరిణామం. రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ రంగంలో ఐదేళ్లలో ₹50,000 కోట్ల పెట్టుబడులు, 1.75 లక్షల ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 సూక్ష్మ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలనే ప్రణాళిక స్థానిక స్థాయిలోనే వ్యాపార, ఉపాధి అవకాశాలను విస్తరించే సామర్థ్యం కలిగి ఉంది.

తాజా ఏపీ టెట్ ఫలితాలు కూడా నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తున్నాయి. సాధారణ అభ్యర్థుల్లో 47 శాతం, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల్లో సుమారు 51 శాతం అర్హత సాధించారు. ఈ ఫలితాలు యువతకు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. ఉద్యోగ మార్కెట్ వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, సమాచార సాంకేతిక నైపుణ్యాలు, సంభాషణా సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, వృత్తిపరమైన శిక్షణ ఎంతో అవసరం.

ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న మానవ వనరుల బలం, సముద్రతీరం, వ్యవసాయ వనరులు, పారిశ్రామిక అవకాశాలు, విద్యాసంస్థలు రాష్ట్రాన్ని విభిన్న రంగాల్లో ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, నైపుణ్య శిక్షణ, అంకుర సంస్థలకు సహకారం---ఇవన్నీ సమన్వయంతో ముందుకు సాగితే స్థానిక యువతకు స్వస్థలంలోనే అవకాశాలు పెరుగుతాయి.



ప్రభుత్వ ఉద్యోగాలు ఒక యువకుడికి స్థిరమైన భవిష్యత్తును అందిస్తే, ఒక కొత్త పరిశ్రమ అనేక కుటుంబాలకు జీవనోపాధిని కల్పించగలదు. అందువల్ల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, పరిశ్రమల విస్తరణ, ఎంఎస్ఎంఈల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, అంకుర సంస్థలకు ప్రోత్సాహం---ఈ ఐదు అంశాలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఉపాధి భవిష్యత్తును నిర్మించాలి.

ప్రభుత్వం ప్రకటించిన 10,060 ఉద్యోగాల క్యాలెండర్ యువతకు ఒక ముఖ్యమైన అవకాశ ద్వారం. ఆ ద్వారం ద్వారా ఉద్యోగం పొందేందుకు యువత క్రమశిక్షణతో సిద్ధం కావాలి. అదే సమయంలో ఉద్యోగం కోసం ఎదురుచూడటంతో పాటు ఉద్యోగాలను సృష్టించే శక్తిగా ఎదగాలనే ఆలోచన కూడా యువతలో పెరగాలి. ప్రభుత్వం కల్పించే అవకాశాలు, పరిశ్రమలు సృష్టించే అవకాశాలు, యువత సాధించే నైపుణ్యాలు ఒకే దిశలో ప్రయాణించినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల్లోనూ కొత్త శిఖరాలను చేరగలదు.

ఉద్యోగ ప్రకటన ఒక అవకాశం మాత్రమే; దాన్ని యువత భవిష్యత్తుకు బలమైన పునాదిగా మార్చుకోవడం సమాజం మొత్తం బాధ్యత. ప్రభుత్వ కొలువులతో పాటు స్వయం ఉపాధి, పరిశ్రమలు, అంకుర సంస్థలు, నైపుణ్యాల ద్వారా విస్తృతమైన ఉపాధి ప్రపంచాన్ని నిర్మించడమే అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌కు సరైన మార్గం.



## భూ యజమానుల హక్కులను హరించవద్దు

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి మండలం గోలగాం గ్రామపంచాయతీ సర్వే నంబర్ 137/3 భూములను 22 ఏ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం అనకాపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద బాధిత భూ యజమానులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను 22ఏ నిషేధి జాబితాలో పెట్టి భూ యజమానులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదును సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరావు పేర్కొన్నారు భూ యజమానులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో అనకాపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో జి కోటేశ్వరరావు మాట్లాడుతూ 2012లో సమృద్ధి వెంచర్ల ఫ్లాట్ల కొనుగోలు చేసి సబ్బవరం రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఇప్పుడు తమ భూములను వినియోగించుకునే హక్కు లేకుండా చేయడం అన్యాయమని అంతేగాక అప్పటి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సంబంధిత భూములకు ఎన్ఓసి జారీ అయినప్పటికీ ప్రస్తుతం వాటిని 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం పట్ల అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు రెండేళ్లుగా అధికారులు చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కరించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు బాధితుల వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు లింకు డాక్యుమెంట్లు ఎన్ఓసి తదితర ఆధారాలను పరిశీలించి వెంటనే సమగ్ర సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు భూములు వాస్తవ పరిస్థితి నిర్ధారించి అర్హులైన భూ యజమానులు భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రజల సొంతం భూములు విషయంలో అధికారులు కా లయాపన చేస్తే సహించేది లేదని సమస్య పరిష్కారం అయ్యేవరకు బాధితుల పక్షాన సిపిఎం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు తక్షణమే సమస్యను పరిష్కరించాలంటూ తాసిల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు నిర్వహించి పోరాటాన్ని మరెంత ఉధృతం చేస్తామని జి కోటేశ్వరావు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు భూ బాధితులు తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించిన ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి జయ జయహ**

వాస్తు శాస్త్రం యంత్ర సాంకేతికతకు ప్రత్యేక శిల్పకళ అయిన దేవ శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మను ప్రపంచ తొలి వాస్తు శిల్పిగా నిర్మాణ శాస్త్రానికి( ఆర్కిటెక్చర్) ఆధ్యుడుగా పురాణాలు అభివర్ణిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు ద్వారకా వంటి అద్భుత నగర నిర్మాణంతో పాటు ఆయుధాలు రథాలను తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనని ఆయన పేర్కొన్నారు శ్రమజీవులు



అందరికీ విశ్వకర్మ స్ఫూర్తి ప్రదాత అని కేవలం దేవతల శిల్పి మాత్రమే కాక కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడు శిల్పి వడ్రంగి ఇంజనీర్ పారిశ్రామికవేత వెనుక ఉన్న నిజమైన ప్రేరణ విశ్వకర్మ అని ఆయన పేర్కొన్నారు నేటి ఆధునిక యుగంలోనూ ఆయన ప్రదర్శించిన సృజనాత్మక త నైపుణ్యం ఎంతో ఆచరణీయమని కష్టపడే తత్వం అంకితభావం పట్టుదల ఉ ంటే ఎంతటి క్లిష్టమైన పనులైన అద్భుతంగా సాధించవచ్చుని సందేశాన్ని విశ్వకర్మ జీవితం తెలియజేస్తుందని అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎల్ మోహన్ రావు డిఎస్పి కె రవికుమార్ సిఐలు బాల సూర్యరావు లక్ష్మి అప్పలనాయుడు శ్రీనివాసరావు రామకృష్ణారావు మన్మధరావు ఏటిసి హెచ్ బాబు ఆఫీస్ సూపర్డెంట్ దేవరాజు ఎస్ఐలు హరినాద్ శ్రీనివాసరావు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొని చిత్రపటానికి పోలా మాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది




## కరువుతో అల్లాడుతున్న ప్రజలకు ఉపాధి పనులు కల్పించాలి: సిఐటియు

**మునగపాక, సెప్టెంబర్ 17, జయ జయహే:**

అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని, రైతాంగం, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించి గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.రాము డిమాండ్ చేశారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 60% వరకు వర్షాభావం ఏర్పడింది. రిజర్వాయర్లలో నీటి మట్టం అడుగంటింది. భూగర్భ జలాలు 300 అడుగులకు పడిపోయాయి. పనులు లేక అనకాపల్లి జిల్లాలో వేలాది మంది వ్యవసాయ కూలీలు, వలస వెళ్ళే పరిస్థితి నెలకొంది ఉ పాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి పేదలను ఆదుకోవాలని అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ సహాయ చర్యలు తీసుకొని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని ఎకరానికి 25000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.




## ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

**బుచ్చయ్యపేట జయ జయహే**

బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేట గ్రామంలో గురువారం రావికమతం ఐసిడిఎస్ పరిధిలో సిడిపిఓ మంగతాయారు ఆధ్వర్యంలో తురకలపూడి సెక్టార్లో సీతయ్యపేట, నీలకంఠపురం గ్రామాల్లో పోషకాహారం మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ హైమావతి మాట్లాడుతూ థీమ్ 2 ప్రకారం వేడి ఆహారం భుజించాలని తెలిపారు.మన పిల్లలకు. కుటుంబాలకు వేడి అహారం పెట్టాలని ఆహారం వైద్యం పాటించాలని తెలిపారు.గర్భిణీలకు బాలింతలు పిల్లలు అహారం ఆరోగ్యం తాగుజగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మునగాకు ప్రాముఖ్యత గురించి వివరించి ప్రతిరోజు ఆహారంలో తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వజ్రపు శ్రీనివాసరావు,సీతయ్యపేటఅంగన్వాడి టీచర్ దేవి తదితరులు పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి జన్మదినం సందర్భంగా భారీ రక్తదాన శిబిరం

**మునగపాక, సెప్టెంబర్ 17, జయ జయహే:**

మునగపాక మండలంలోని నాగులాపల్లి గ్రామంలో ఎన్టీఆర్ బ్లడ్ సెంటర్, అనకాపల్లి గవర్నమెంట్ హాస్పిటల్స్ సౌజన్యంతో ప్రధాని నరేంద్ర మోడీ 77వ జన్మ దినోత్సవం సందర్భంగా, 25 ఏళ్ల సేవ సంకల్ప అభియాన్ లో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు అధ్యక్షతన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బిజెపి రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 45 మంది యువకులు తమ రక్తాన్ని దానం చేశారని మల్ల కాళేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు వివిధ కార్యక్రమాలు జరుపబడునని అందులో భాగంగా మునగపాక నందీశ్వర ప్రాంగణంలో ఆశీర్వాద దీపం, చిన్నారుల కలలు, చిత్రలేఖనం, వకృత్వ పోటీలు, వీధి నాటకాలు, అంగన్వాడీ ఉత్సవం, మార్పు కద, సేవ జ్యోతి యాత్ర, సంకల్పయాత్ర కార్యక్రమాలు జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న రెడ్డి ప్రారంభించారు. టిడిపి నాయకులు పెంటకోట విజయ్, మల్లవరహా నరసింగరావు, ఎల్లపు రాజేశ్వరరావు, వేగి అప్పలనాయుడు, పి నాగభూషణం, ఎస్ రామకృష్ణ, ఆడారి నాయుడు, ఆడారి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అనధికార లేఔట్‌లలో స్థలాల కొనుగోలు చేయవద్దు

**విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**

**విశాఖపట్నం (జయ జయహే)**



మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో అనుమతులు లేని అనధికార లేఔట్లలో స్థలాలను కొనుగోలు చేసి తదనంతరం ఇబ్బందులకు గురికావద్దని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో కొనుగోలుదారులకు సూచించారు. భవిష్యత్తు ఆర్థిక అవసరాల నిమిత్తం అదేవిధంగా సొంత ఇంటి కలను నెరవేర్చుకునే దిశగా చాలామందిపకొనుగోలుదారులు వి ఎం ఆర్ డి ఏ అనుమతుల్లేని ఇండ్ల స్థలాలను తక్కువ ధరకు వస్తున్నాయని కొనుగోలు చేస్తున్నారని, కొంతమంది వ్యక్తులు లేదా అనధికార సంస్థలు, సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా లేఔట్లు అభివృద్ధి చేసి, ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా ప్రజలను మోసగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి లేఔట్లలో స్థలాలు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో చట్టపరమైన, ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల, స్థలం కొనుగోలు చేసే ముందు ఆ లేఔట్‌కు వి ఎం ఆర్ డి ఏ మరియు సంబంధిత స్థానిక సంస్థల నుంచి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రతిఒక్కరు తప్పనిసరిగా ధృవీకరించుకొన్న తరువాత అధికారిక అనుమతులు ఉన్న లేఔట్లలో మాత్రమే స్థలాలు కొనుగోలు చేసి, మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉ ండాలని కొనుగోలుదారులను కోరుతున్నామన్నారు. లేఔట్‌కు చట్టబద్ధమైన అనుమతి లేకపోవడంవల్ల సంబంధిత అధీకృత సంస్థలు ఇంటి నిర్మాణానికి ప్లాన్ అనుమతి నిరాకరించే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకులు ఆమోదం లేని లేఔట్‌లలోని ప్లాట్లకు హోం లోన్ సౌకర్యం కల్పించదన్నారు. ఇకపై ఇటువంటి అక్రమ లేఔట్ల మరియు అక్రమ భవన నిర్మాణాల నియంత్రణ విషయంలో అత్యంత కఠిన చర్యలు తీసుకొంటుందని తెలిపారు.



## బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు

**రాజమహేంద్రవరం: జయ జయహే: సెప్టెంబర్ 17**

విశ్వకర్మ జయంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమహేంద్రవరం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరై విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పలువురు విశ్వకర్మలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు విశ్వకర్మలు బిజెపి లో చేరారు. సోము వీర్రాజు మాట్లాడుతూ సృష్టికి మూలాధారం విశ్వకర్మల సేవలేనని, శ్రామిక వర్గానికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్మికుల పండుగగా విశ్వకర్మ జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, కార్మికులందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, కాలెపు సాయిరాం, నర్సిపల్లి హారిక, రేలంగి శ్రీదేవి, కురగంటి సతీష్, కందికొండ రమేష్, పెరుమాళ్ పవన్, తగరం సురేష్‌బాబు, వీర వీరాంజనేయులు, గుత్తుల ధనలక్ష్మి, స్వామి సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవం

**బుచ్చియ్య పేట జయ జయహే**

గున్నెంపూడి శ్రీ విశ్వకర్మ వీరబ్రహ్మేంద్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్స వేడుకులు ఘనంగా నిర్వహించ్చారు. ఈ కార్యక్రమంలో చోడవరం కన్వీనర్ శ్రీ చుక్కా వెంకట సత్తిరాజు, కో కన్వీనర్ పెదపూడి ప్రసాద్, మండల కన్వీనర్ శ్రీ కడియం శ్రీనివాస్,కో కన్వీనర్ ఎండపల్లి తులసీరావు,మండల సంఘ ప్రెసిడెంట్ శ్రీ చుక్కా ఆచారి, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎండపల్లి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ చుక్కా లక్ష్మణ రావు, కోశాధికారి శ్రీ పాలవలస భాస్కరరావు గున్నెంపూడి సంఘ సభ్యులు చుక్కా సత్య రావు, ఈశ్వరరావు, సత్యనారాయణ,ఆచారి, కొప్పోజు సత్తిబాబు,అప్పారావు,కోడూరు సత్తిబాబు మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## కార్పొరేషన్‌పై వైసిపి జెండా ఎగరాలి..

**'సేవ్ రాజమండ్రి'తో ఎన్నికల శంఖారావం"**

**రాజమహేంద్రవరం: జయ జయహే : సెప్టెంబర్ 17**

రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎంపి , వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక వీఎల్‌పురంలోని మార్గాని ఎస్టేట్స్‌లో గురువారం జరిగిన అర్బన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు."సేవ్ రాజమండ్రి" నినాదంతో కార్పొరేషన్ ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని, ప్రతి డివిజన్‌లో 25 మందితో కమిటీలు ఏర్పాటు చేసి, అక్టోబర్ 2 తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. గత ఎన్నికల్లో పార్టీ ఓటమికి వెన్నుపోటు రాజకీయాలు కారణమయ్యాయని ఆరోపించిన భరత్.. ఈసారి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కూటమి పాలనలో రాజమహేంద్రవరం అభివృద్ధి కుంటుపడిందని భరత్ ఆరోపించారు. తాను ఎంపి గా ఉన్న 2019--24 కాలంలో మంజూరైన నిధులతో కొనసాగుతున్న పనులే తప్ప కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు ఏమున్నాయని ప్రశ్నించారు. మద్యం, ఇసుక, పేకాట క్లబ్బులు, గంజాయి తదితర అంశాలపై తీవ్ర ఆరోపణలు చేస్తూ "పగలంతా కరప్షన్.. రాత్రంతా కలెక్షన్" అంటూ విమర్శించారు. తమపై చేస్తున్న విమర్శలకు ఆధారాలతో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.కార్పొరేషన్ ఎన్నికల్లో వైసిపిని గెలిపించిరాజమహేంద్రవరం నగరాన్ని కాపాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సింగిల్‌గా పోటీకి సిద్ధమా.. బ్యాలెట్ పేపర్‌పై ఎన్నికలకు వచ్చే దమ్ముందా? అంటూ ప్రత్యర్థులకు సవాల్ చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు అద్దంకి ముక్తేశ్వరరావు, బీసీ జేఏసీ ఉ భయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు,ఎపి గ్రీనింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, మేడా గురుదత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం "సేవ్ రాజమండ్రి" పోస్టర్‌ను ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. సమావేశంలోవైసిపి డివిజన్ ఇన్‌చార్జులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# భక్తి వెలుగుల్లో పందిరిరాట మహోత్సవం





**రాజమహేంద్రవరం: జయ జయహే సెప్టెంబర్ 17:**

దేవీచౌక్‌లో కొలువుదీరనున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పందిరిరాట మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఉ త్సవ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ బిఎల్ఏ -1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తొలుత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంబాల శ్రీనివాసరావు అనంతరం పందిరిరాట మహోత్సవంలో పాల్గొన్నారు.కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, రాజమహేంద్రవరం ప్రాంతంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రజలను భక్తిభావంతో ఏకం చేయడంతో పాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంపై కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి సందర్భంగా సంప్రదాయ వృత్తిదారులకు సత్కారం

## వృత్తి దారులను గుర్తించడం అంటే మన మూలాలను గౌరవించడమే : ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ





**కాకినాడ (జయ జయహే )**

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కాకినాడ నగరంలోని వివిధ ప్రాంతాల్లో సంప్రదాయ కుటుంబ ఆధారిత వృత్తులను కొనసాగిస్తున్న కార్మికులు, కళాకారులను వారి పని ప్రదేశాల్లో కలిసి ఘనంగా సత్కరించారు. కార్పెంటర్లు, స్వర్ణకారులు, కుమ్మరులు, చెప్పులు తయారు చేసే వృత్తిదారులు, బుట్టలు అల్లే కళాకారులు, దర్జీలు, తాళాల తయారీ మరియు మరమ్మతు చేసే తాళాల కార్మికులు తదితరులను కలిసి వారి నైపుణ్యాన్ని, శ్రమను అభినందించారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయ వృత్తులు మన సమాజానికి ఎంతో విలువైన వారసత్వమని ఆమె పేర్కొన్నారు. మన చేతులతో సృష్టించే ప్రతి కళలో మన సంస్కృతి, మన సంప్రదాయం, మన జీవన విధానం కనిపిస్తాయి. ఈ వృత్తిదారులను గౌరవించడం అంటే మన మూలాలను గౌరవించడమే" అని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ అన్నారు. ఆధునిక కాలంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తున్న వారిని ప్రభుత్వం, సమాజం ప్రోత్సహించాలని ఆమె ఆకాంక్షించారు. వారి నైపుణ్యాలకు తగిన గుర్తింపు, గౌరవం, అవకాశాలు లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా వృత్తిదారులను వారి పని ప్రదేశాల్లో సత్కరించడం ద్వారా శ్రమకు గౌరవం నైపుణ్యానికి గుర్తింపు అనే సందేశాన్ని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ చాటిచెప్పారు.



# కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా 'ఇరుముడి' సినిమా ప్రదర్శన

**మునగపాక, సెప్టెంబర్ 17, జయ జయహే:**

మహిళా భద్రత, అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తి, కుటుంబ విలువలు వంటి అంశాలను మేళవిస్తూ తెరకెక్కిన 'ఇరుముడి' చిత్రం ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూ విజయవంతంగా ప్రదర్శితమవుతున్న ఈ చిత్రాన్ని చూడాలన్న మహిళల కోరిక మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టీడీపీ యువ నాయకులు, శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి రాజా థియేటర్‌లో 450 మంది మహిళలకు ఉదయం షో ఉచితంగా ఏర్పాటు చేశారు. మహిళలను ప్రత్యేక వాహనాల్లో థియేటర్‌కు తీసుకువచ్చి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సినిమా వీక్షించేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. మహిళల కోరికను గౌరవించి, వారందరికీ కలిసి సినిమా చూసే అవకాశం కల్పించిన కర్రి సాయికృష్ణకు మహిళలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ, మహిళలు కోరుకున్న సినిమాను వారితో కలిసి వీక్షించే అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని, మంచి సందేశాన్ని అందించే చిత్రాలను ప్రోత్సహించడంతో పాటు మహిళల కోసం మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని సాయికృష్ణ తెలిపారు.



# మోడీ జన్మదిన సందర్భంగా వాడవాడల ఆశీర్వాద దీపాలు

## గ్రామ గ్రామాన సేవా కార్యక్రమాలు

**మాడుగుల సెప్టెంబర్ 17 జయ జయహే**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని గురువారం వాడవాడలా వివిధ రకాల సేవా కార్యక్రమాలు బిజెపి శ్రేణులు కూటమి నాయకులు నిర్వహించారు. అలాగే సాయంత్రం 6 గంటలకు అన్ని గ్రామాల్లో కూడా ఆశీర్వాద దీపాలు వెలిగిస్తూ మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. దాంట్లో భాగంగా గురువారం మాడుగుల మోదమాంబ ఆలయంలో పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎం కోడూరు హోమియో ఆస్పత్రి ఆధ్వర్యంలో మాడుగుల హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తేజ పురం గ్రామంలో కూడా స్థానిక పార్టీ నాయకులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో సాయంత్రం ఆశీర్వాద దీపాన్ని వెలిగించి మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. చీడికాడ మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తదితరులు ఆశీర్వాద దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో కూడా ప్రకాష్ తరంగణి మహిళలు సామూహిక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కూటమి నాయకులు మండల సంతోషి సుబ్బలక్ష్మి, మండల సతీష్, శ్రీనాథ్ ప్రసాదరావు, పుట్ట నానాజీ, కే వెంకటేశ్వరరావు, పుట్ట నాగేంద్ర,ఎం వాసు, పీ కే నాయుడు, జి సత్య రావు, ఎం ఎం దాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గం లో గల దేవరపల్లి, కే కోటపాడు మండలాల్లో కూడా మోడీ జన్మదిన సందర్భంగా వివిధ సభ కార్యక్రమాలు నిర్వహించారు

# పోషణ్‌మాహ్‌పై అవగాహన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17, జయ జయహే**



శ్రీకాళహస్తి: ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎంపేడు సెక్టార్ పాతగుంట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ అసోసియేట్ వి. లక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, చిన్నారులకు పోషకాహార లోపాలు, సమతుల్య ఆహారం, వివిధ ఆహార వర్గాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోజువారీ ఆహారంలో అన్ని రకాల పోషక పదార్థాలను సమతుల్యంగా చేర్చుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన బాలికను రెండు గంటల్లో గుర్తించిన పోలీసులు

**చోడవరం సెప్టెంబరు 17 జయ జయహే**

చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 16వ తేదీ సాయంత్రం చోడవరశీ శ్రీనగర్ కు చెందిన 14 ఏళ్ల బాలిక ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాకపోవడంతో, ఆమె తల్లి బొడ్డ మంగ చోడవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఫిర్యాదు అందిన వెంటనే చోడవరం సీఐ పి. అప్పలరాజు పర్యవేక్షణలో పోలీసులు తక్షణమే స్పందించి, బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. అందుబాటులో ఉన్న సాంకేతిక, స్థానిక సమాచారాన్ని ఉపయోగించి బాలిక కోసం విస్తృతంగా గాలించారు. పోలీసుల వేగవంతమైన చర్యల ఫలితంగా బాలికను సుమారు రెండు గంటల్లోనే సురక్షితంగా గుర్తించి, చోడవరం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం బాలికను తల్లిదండ్రుల సమక్షంలో వారికి అప్పగించి, బాలిక భద్రతకు సంబంధించిన అవసరమైన చర్యలు చేపట్టారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పోలీసు వారు సూచించారు. పోలీసులు తీసుకుని చొరవను పలువురు అభినందించారు

# ఈనెల 19న మెగా జాబ్ మేళ

**చోడవరం సెప్టెంబర్ 17 జయ జయహే**




ఈనెల 19న చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు గోడపత్రిక ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, బీటెక్, డిగ్రీ పి జి వరకు చదువుకొని 18 నుండి 35 ఏళ్ల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి అ ప్లేసెమెంట్ అధికారి వంశీ పాల్గొన్నారు. కాబట్టి ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను నైపుణ్యం ఏపీ .జిఓవి. ఐఎన్ వెబ్ సైట్ జాబ్ మేళా సెక్షన్ లో కంపెనీ ని తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా ఎక్కువ రెస్యూమేలు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ లతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశానికి హాజరు కాగలరన్నారు. మరిన్ని వివరములకు 9494791935 నంబర్లను సంప్రదించగలరు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

## ఎమ్మెల్యే రాజు

**చోడవరం సెప్టెంబరు 17 జయ జయహే**

రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని స్థానిక ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం చోడవరం టీడీపీ పార్టీ కార్యాలయం లో నియోజవర్గం నాలుగు మండలాలు ముఖ్య నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలో పట్టణం లో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియజేసేలా నాయకులు అందరూ ఐక్యమత్యం లో ఉండి వారికి పథకాలు గురించి అవగాహన కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎలా అయితే విజయబాట లో దూసుకుపోతుందో అలాగే ఈ యొక్క స్థానిక సంస్థలు ఎన్నికలు లో కూడా అన్ని పంచాయతీలు లో విజయం సాధించి ఇంకా మంచి విజయం అందించాలని సూచించారు.



# రాజస్థాన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17, జయ జయహే**

శ్రీకాళహస్తి: రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ, రాజస్థాన్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకడం ప్రజల్లో కాంగ్రెస్‌పై ఆదరణకు నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు మరింత పెరుగుతుందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ, రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం ప్రజల విజయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి సుమారు 34.24 శాతం ఓట్లు రావడం ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరుగుతున్నదనడానికి సంకేతమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మరింత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రేమసుందరం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంధుల సమక్షంలో మోదీ జన్మదిన వేడుకలు

## భారతదేశ ఆకారంలో దీపాలు వెలిగించిన జనసేన శ్రేణులు





**విజయనగరం, సెప్టెంబర్ 17: (జయ జయహే)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని విజయనగరం పట్టణంలోని స్థానిక జీఎస్ఆర్ హోటల్‌లో జనసేన పార్టీ శ్రేణులు ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. జనసేన నాయకులు గురాన అయ్యలు రాధిక దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారతదేశ ఆకారంలో ఏర్పాటు చేసిన దీపాలను వెలిగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంధుల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రధానమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




## వరి సాగులో సమగ్ర సస్యరక్షణతోనే అధిక దిగుబడులు..

### వ్యవసాయ అధికారి శివరామప్రసాద్..

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 18**

వరి సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు సమగ్ర సస్యరక్షణ (పీఎం) పద్ధతులు పాటించాలని వ్యవసాయ అధికారి పి. శివరామప్రసాద్ సూచించారు. 6వ వారంలో భాగంగా సింగవరంలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. కేవలం రసాయన పురుగుమందులపైనే ఆధారపడకుండా వివిధ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుంటూ నాణ్యమైన పంట పొందవచ్చని తెలిపారు.రైతులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పొలాన్ని పరిశీలించాలని, పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట పరిమితి దాటినప్పుడే రసాయన మందులు వాడాలని సూచించారు. పొలం గట్లపై కలుపు మొక్కలను తొలగించాలని, నత్రజని ఎరువులు మోతాదుకు మించి వాడితే ఆకుముడత, కాండం తొలిచే పురుగు ఉధృతి పెరుగుతుందని హెచ్చరించారు.కాండం తొలిచే పురుగు, ఉల్లికోడు నివారణకు ఎకరాకు 4 నుంచి 5 లింగాకర్షక బుట్టలు లేదా కాంతి దీపాలు ఏర్పాటు చేసుకోవాలని, సాలెపురుగులు, లేడీబర్డ్ బీటిల్స్ వంటి మిత్ర పురుగులను సంరక్షించుకోవాలని తెలిపారు. పురుగు ఉధృతి తీవ్రంగా ఉన్నప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన మందులను మార్చి మార్చి వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విఏఏ కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.

## చింత చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు మృతి

**బుచ్చియ్యపేట జయ జయహే**



మండలంలోని పెద్దమదిన గ్రామానికి చెంద్దిన యువకుడు చెంత చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటు చేసికుంది.వివరాలులోకి వేలేతే పెద్దమదిన గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి కనకరాజు (23) ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. రాజాం మారిడిమాంబ ధాబాలో వంటమనిషిగా పనిచేస్తున్నాడు. అప్పటి నుంచి మద్యం సేవించడం, ధూమపానం మరియు ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు.పని ముగించుకుని తన పూరి గుడిసె వద్దకు వచ్చిన కనకరాజును, అతని అన్న శ్రీను స్నేహితులు ఎర్రంశెట్టి గోవింద, సనపతి చిరంజీవి గమనించగా, సమీపంలోని చింత చెట్టుకు ఉరి వేసుకున్న స్థితిలో కనిపించాడు. వెంటనే అతడిని కిందకు దించి అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కనకరాజు చెడు వ్యసనాల కారణంగా మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉ ండవచ్చని ఫిర్యాదుదారు తెలిపారు.ఈ సంఘటనపై స్థానిక యస్ ఐ పి. మోనోజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

## అక్కయ్యపాలెంలో పండ్లు పంపిణీ చేసిన కిసాన్ మోర్చా

### రక్త దానం చేసిన పొట్నూరు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, జయ జయహే**




ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ జంక్షన్ కొణతాల కాంప్లెక్స్ దగ్గర ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాష్ రెడ్డి, బుద్ధ లక్ష్మీనారాయణ, కనకారావు, పద్మ, అనంతబాబు ,రఘు 26వ వార్డు బిజెపి లీడర్స్ అందరూ ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమాలకు హాజరయ్యారు. విశాఖ జిల్లా కిసాన్ మోర్చా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పొట్నూరు వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీఎమ్మెల్యే నార్త్ ఆఫీసులో రోటరీ పోర్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా రక్త దాతలకు ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు సర్టిఫికెట్ అందించారు.



## లక్కోజు సూర్య సాయి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

నిడదవోలు పట్టణంలో శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ 26వ జయంతి వేడుకలను లక్కోజు సూర్య సాయి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, విశ్వకర్మ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ సృష్టి, నిర్మాణ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశీస్సులతో సమాజం సుఖసంతోషాలతో, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. యువత విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. జయంతి వేడుకల అనంతరం లక్కోజు సూర్య సాయి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఎల్. నాగేశ్వరరావు, జి. రామ్ బ్రహ్మం, ఎ. సూర్య ప్రకాష్, పి. విశ్వనాథం, ఎం.డి. మస్తాన్ అలీ, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా జరిగింది.



## కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాన్ని జయప్రదం చేయండి

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా కమిటీ సమావేశం అనకాపల్లి సిఐటియు ఆఫీసు నందు గురువారం చిరంజీవి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ భవన నిర్మాణం రంగ0లో పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న లక్షలాదిమంది కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వ నిర్లక్ష్య చేయడం తగదు అంటూ కార్మికుల ప్రమాద బీమా ఆరోగ్య భద్రత ఆర్థిక సహాయం పిల్లల విద్యా వివాహ సహాయం ప్రసూతి ప్రయోజనాలు తదితర సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అలా కార్మికుల బోర్డుల సభ్యులు నమోదుకు ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ కూడా అవకాశం ఇవ్వాలని అన్నారు కార్మికుల సంక్షేమ కోసం చట్టబద్ధంగా అందాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి అని ప్రమాదాల మన్నించిన లేదా శాశ్వతంగా అంగవైకల్ గానికి గురైన కార్మికుల కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని పెండింగ్లో ఉన్న సంక్షేమ పథకాలు దరఖాస్తులను వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రయోజనాలు అందాల చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటాల విజయవంతం చేయడానికి భావన నిర్మాణ కార్మికుల వారి కుటుంబ సభ్యులు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపునిస్తోందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సత్తిబాబు వి గంగరాజు బి శివ వాసు అడిగర్ల రాజు తదితరులు పాల్గొన్నారు




## ఏపీలో ఇంజన్ ప్లస్ విస్తరణకు అడుగులు

### వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, జయ జయహే**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజన్ ప్లస్ ఫ్యూయల్ అడ్డిటివ్ ఉత్పత్తి విస్తరణకు సంబంధించి విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 25 మంది డిస్ట్రిబ్యూటర్లు, వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ.. ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వాహనాల ఇంధన వ్యవస్థను శుభ్రంగా ఉంచడం, కాలుష్య ఉ ద్గారాలను తగ్గించడమే లక్ష్యంగా ఇంజన్ ప్లస్ ఫ్యూయల్ అడ్డిటివ్ రూపొందించబడిందని తెలిపారు. ఉత్పత్తి వినియోగం, డిస్ట్రిబ్యూషన్ అవకాశాలు, మార్కెటింగ్ వ్యూహాలు, రవాణా తదితర వాణిజ్య రంగాల్లో ఉన్న అవకాశాలపై సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో కేరళకు చెందిన ఫుమాక్స్ తయారీ విభాగం ప్రతినిధులు సామ్, జార్జ్, ఇంజన్ ప్లస్ పాన్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ డా. విజయ్ రాజు, వైసీపీ జిల్లా బీసీ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ విద్యుత్ ఏఈ సస్పెన్షన్

**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, జయ జయహే**



అవినీతి ఆరోపణలపై కోటవురట్ల మండల విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ ఏఈ,సబ్ఇంజినీర్ మహేశ్ గురువారం సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గొలుగొండ ఏఈ గా విధులు నిర్వహిస్తున్న అనూష ఇటీవల ప్రసూతి సెలవుపై వెళ్లడంతో కోటవురట్ల మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏఈని గొలుగొండకు ఇన్చార్జిగా నియమించారు. ఈ సమయంలో పలువురు రైతులకు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ లైన్లు వేసారని ఫిర్యాదు రావడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. విచారణలో అవకతవకలకు పాల్పడి నట్లు నివేదిక రావడంతో చర్యలు చేపట్టారు. ఈ ఫిర్యాదులపై విచారణ చేపట్టిన అనంతరం మహేశ్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. కాగా గత నెల 25న కోటవురట్ల విద్యుత్ శాఖ ఏఈ పరమేశ్వరరావు కూడా సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. తాజా సంఘటనతో విద్యుత్ ఏఈ ల సస్పెన్షన్ పరంపర కొనసాగుతోంది.



## హనుమంతుడిపై కొలువుదీరిన గణనాథుడు..

### ఆకట్టుకుంటున్న ప్రత్యేక ప్రతిమ

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల గిరిజన భవనం సమీపంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.హనుమంతుడి భుజాలపై గణనాథుడు కొలువుదీరినట్లుగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ప్రతిమ చూపరులను ఆకర్షిస్తోంది. సుమారు 9 అడుగుల ఎత్తులో ఉన్న గణపతి ప్రతిమకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం వినాయక మండపంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భజన కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ నెల 25న గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## క్రీడా స్ఫూర్తిని జీవితానికి అన్వయించాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం జయజయహే**

క్రీడల్లో సమన్వయంతో ఎలా అయితే ఆడుతూ విజయం సాధిస్తామో అదే రకమైన స్ఫూర్తిని నిజ జీవితంలో ప్రదర్శించి, చట్టాన్ని అమలు చేయాల్సిన భాధ్యత అందరిపైనా ఉందని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు . గురువారం విజయనగరం జిల్లా సారిపల్లిలోని పోలీసు శిక్షణ కేంద్రంలో ట్రైనీ కానిస్టేబుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనమంతా వేరువేరు ప్రాంతాల నుండి వచ్చినప్పటికీ విధి నిర్వహణలో ఒకరికొకరు సహాయపడుతూ శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. క్రీడలు మనలో నాయకత్వ లక్షణాలు పెంచుతాయని, ఉద్యోగుల మధ్య సఖ్యతను విషయ పరిజ్ఞానాన్ని కల్పిస్తాయన్నారు. ఈ క్రీడలతో మానసిక, శారీరక ఒత్తిడి దూరం అవుతుందని, రాబోయే రోజులలో పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపితే అడ్వాన్స్ ఇంక్రిమెంట్స్, సర్వీసులో ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. ఎంత పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆడడంలో నిర్లక్ష్యం వద్దని, గెలుపు, ఓటముల స్ఫూర్తితో విధి నిర్వహణలోనూ వ్యక్తిగత జీవితంలోనూ అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు.క్రీడా పోటిల్లో గెలుపొందిన వారికి మెడల్స్ ప్రధానం చేశారు . ఈ క్రీడా పోటీల ముగింపు వేడుకల్లో అడ్మిన్ ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ పి.కిరణ్ కుమార్, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటిరెడ్డి, మహిళా పీఎస్ డీఎస్పీ పి.వి.వి.నరసింహా రావు, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డీఎస్పీ ఎం.వీరకుమార్, పలువురు సిఐలు, ఆర్.ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విశ్వకర్మ జయంతి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17, జయ జయహే**

శ్రీకాళహస్తి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశేష పూజలు చేపట్టారు. స్థానిక పిచ్చాటూరు రోడ్డు మార్గంలో వెలిసి ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అభిషేక పూజలు చేపట్టారు. వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహానికి వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి దివ్యాలంకారాలు చేశారు. విశ్వకర్మ చిత్రపటానికి పుష్పాలంకారాలు చేసి విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు వెంకయ్య, టిడిపి నాయకురాలు రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి జయ జయహే**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కూటమి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి ప్రజా సంక్షేమ కోసం ఆయన అందిస్తున్న సేవలు దేశం హార్దిక అభివృద్ధిలోకి నడిపిస్తున్న విధానం ఇతర దేశాలతో స్నేహ మైత్రి ఎంతో గొప్పదని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర డాక్టర్ డి డి నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా అధికారులు

**అనకాపల్లి జయ జయహే**

గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీదేవి వారి ఆధ్వర్యంలో భగవాన్ విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసే విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించడం జరిగింద ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర డి ఆర్వో సత్యనారాయణ బిసి వెల్ఫేర్ అధికారులు బీసీ సంఘం నాయకులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

For a pure tomorrow.. జయహే

# వర్చువల్ అరెస్టు పేరుతో సైబర్ దోపిడీ

### వీడియో కాల్‌లో నకిలీ కోర్టు.. 11 రోజుల ‘అరెస్ట్’.. ₹2.4 కోట్లకు టోపీ!

### వృద్ధ దంపతుల జీవితకాల పొదుపును కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు

(ప్రతాప్)

ఒక ఫోన్ కాల్... ఆ వెంటనే వీడియో కాల్. తెరపై పోలీసు దుస్తుల్లో ఒక వ్యక్తి. పక్కనే అనువాదకుడు. మాటల్లో భయపెట్టే ఆరోపణలు. కొద్దిసేపటికి న్యాయస్థానాన్ని తలపించే దృశ్యం. న్యాయమూర్తి, న్యాయవాదులు ఉన్నట్లుగా కనిపించే నకిలీ విచారణ. చివరికి “మీ బ్యాంకు ఖాతాలను ధృవీకరించాలి” అంటూ జీవితకాల పొదుపును తమ ఖాతాల్లోకి బదిలీ చేయించుకోవడం! కేరళలో జరిగిన ఈ ఘటన సైబర్ మోసాల కొత్త రూపం ఎంత ప్రమాదకరంగా మారిందో చెబుతోంది.



కాసరగోడ్ జిల్లా కాంహంగాడ్‌కు చెందిన 69 ఏళ్ల రిటైర్డ్ ఉపాధ్యాయుడు, ఆయన 72 ఏళ్ల భార్య రిటైర్డ్ ప్రభుత్వ హోమియో వైద్యురాలు. ఇద్దరూ ఒంటరిగానే అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. ఆగస్టు 10న అంతర్జాతీయ నంబర్ నుంచి వచ్చిన ఫోన్‌తో మోసం మొదలైంది. తనను టెలికాం నియంత్రణ సంస్థ అధికారిగా పరిచయం చేసుకున్న వ్యక్తి, మహిళ మనీలాండరింగ్ కేసులో చిక్కుకున్నారని చెప్పాడు. ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోందని నమ్మించాడు.

ఆ వెంటనే వాట్సాప్ వీడియో కాల్. పోలీసు యూనిఫాంలో కనిపించిన వ్యక్తి. తర్వాత హిందీ నుంచి మలయాళంలోకి అనువదించేందుకు మరో వ్యక్తి. మాజీ జెట్ ఎయిర్‌వేస్ అధిపతి నరేష్ గోయల్ ఇంటిపై జరిగిన దాడిలో మహిళ గుర్తింపు కార్డు, బ్యాంకు వివరాలు లభించాయని వారు ఆరోపించారు. తమ వద్ద ఉన్నట్లు చూపించిన నకిలీ ఆధార్ కార్డుతో అనుమానాలకు తావులేకుండా చేయాలని ప్రయత్నించారు.




అసలు మోసం ఇక్కడే మొదలైంది. దంపతులను “వర్చువల్ అరెస్ట్” చేశామని ప్రకటించారు. వీడియో కాల్ ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదని ఆదేశించారు. ఇంట్లో సాధారణ పనులు చేసుకోవడానికి కూడా అనుమతి తీసుకోవాల్సినంతగా మానసిక ఒత్తిడికి గురిచేశారు. వైద్యుడిని కలవడానికి కూడా అనుమతి కోరాల్సి వచ్చింది. అంటే నేరగాళ్లు డబ్బు దోచుకునే ముందు బాధితుల స్వేచ్ఛను, ఆలోచించే సామర్థ్యాన్ని, బయటివారితో సంప్రదించే అవకాశాన్ని క్రమంగా తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు.

ఆగస్టు 12న మరో నాటకం. ముంబైలోని కేంద్ర దర్యాప్తు సంస్థ న్యాయస్థానంలో తమ కేసు విచారణ జరుగుతోందని చెప్పారు. వీడియో కాల్‌లో న్యాయస్థానంలా కనిపించే దృశ్యాన్ని చూపించారు. న్యాయమూర్తి వచ్చినప్పుడు నిలబడాలని కూడా ఆదేశించారు. న్యాయస్థాన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా భయాన్ని మరింత పెంచారు.

తర్వాత అసలు లక్ష్యం బయటపడింది. బ్యాంకు ఖాతాలను “ధృవీకరించాలి” అంటూ దంపతుల పొదుపు మొత్తాన్ని తాము సూచించిన ఖాతాలకు పంపాలని ఆదేశించారు. ఆ ఖాతాలు సుప్రీంకోర్టుకు చెందినవని నమ్మించారు. ఆగస్టు 19 నుంచి 21 మధ్య నాలుగు లావాదేవీల్లో ₹2.4 కోట్లు బదిలీ చేశారు. అది వారి జీవితకాల పొదుపు. వృద్ధాప్యంలో వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని భావించి ఇల్లు కూడా కొనకుండా దాచుకున్న సొమ్ము.

అయితే ఈ మోసాన్ని ఛేదించింది సాంకేతిక పరిజ్ఞానం కాదు---ఒక బంధువు అప్రమత్తత. ఇంటికి వచ్చిన బంధువు పరిస్థితిని గమనించి ఇది సైబర్ మోసమని గుర్తించాడు. అనంతరం బ్యాంకు, పోలీసులను సంప్రదించారు. కాసరగోడ్ సైబర్ పోలీసులు వెంటనే కొన్ని ఖాతాలను నిలిపివేయడానికి చర్యలు చేపట్టగా, సుమారు ₹55 లక్షలు ఇంకా ఖాతాల్లో ఉన్నట్లు గుర్తించారు. ఆ మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. కేసు ఆగస్టు 22న నమోదు చేశారు.

ఈ ఘటనలో అత్యంత ముఖ్యమైన పాఠం ఏమిటంటే---అధికారికంగా కనిపించడం, అధికారికంగా ఉండటానికి నిదర్శనం కాదు. పోలీసు యూనిఫాం, నకిలీ గుర్తింపు కార్డులు, వీడియో కాల్, న్యాయస్థానంలా కనిపించే దృశ్యాలు---ఇవన్నీ సాంకేతికంగా సృష్టించగలిగిన మాయాజాలాలే.

కేంద్ర ప్రభుత్వం కూడా డిజిటల్ అరెస్టు మోసాలపై ప్రజలను అప్రమత్తం చేస్తోంది. ఇలాంటి మోసాలకు సంబంధించిన ప్రత్యేక గణాంకాలను జాతీయ నేర గణాంక సంస్థ విడిగా నిర్వహించడం లేదని ప్రభుత్వం 2024లో పార్లమెంటరీ సమాచారంలో పేర్కొంది.

కాబట్టి ఒక నియమాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాలి: ఫోన్‌లో ఎవరైనా అరెస్టు, కేసు, మనీలాండరింగ్, ఖాతా ధృవీకరణ పేరుతో ఒత్తిడి తెస్తే వెంటనే కాల్ నిలిపివేయాలి. డబ్బు బదిలీ చేయకూడదు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలి. అనుమానం ఉంటే వెంటనే పోలీసులను లేదా సైబర్ నేరాల హెల్ప్‌లైన్ 1930ను సంప్రదించాలి.

సైబర్ నేరగాళ్లు ఇప్పుడు మన డబ్బుకంటే ముందు మన భయాన్ని దోచుకుంటున్నారు. భయపడిన మనిషి ప్రశ్నించడం మానేస్తాడు. ప్రశ్నించడం ఆపిన క్షణమే మోసగాడికి అవకాశం దొరుకుతుంది. అందుకే డిజిటల్ యుగంలో అప్రమత్తత అనేది కేవలం యువతకు అవసరమైన నైపుణ్యం కాదు---ప్రతి వృద్ధుడి జీవిత పొదుపుకు అవసరమైన రక్షణ కవచం.

## సెటిల్మెంట్లు చేస్తున్న పోలీసులు

**పార్వతీపురం మన్యం జయజయహే**

సమాజంలో అసాంఘిక కార్యక్రమాలు నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన పోలీసులు డబ్బులకు కక్కుర్తి పడి సెటిల్మెంట్లకు పాల్పడుతున్నట్లు చర్చ సాగుతుంది . పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ మండలాల్లోని కొన్ని పోలీసు స్టేషన్లలో పోలీసు అధికారుల తీరు పై ప్రజలు నివ్వెర పోతున్నారు. తమ సమస్యలపై స్టేషన్ కు వచ్చిన ప్రజలకు ధైర్యం చెప్పి సమస్యను పరిష్కరించాల్సిన పోలీసులు కొంత మందిని మధ్యవర్తులుగా పెట్టుకుని డబ్బులకు డిమాండ్ చేస్తున్న విషయమై చర్చ సాగుతుంది. డబ్బులు ఇవ్వని వారిపై కేసులు పెడతామని బెదిరిస్తూ ఒత్తిడి చేయడం కొంత మంది పోలీసు అధికారులకు పరిపాటిగా మారింది. పోలీసులను ఇళ్లకు పంపించి ఎస్సై సిఐ లు డబ్బులు పట్టుకు రమ్మన్నారని చెప్పి, డబ్బులు తీసుకు రాకపోతే కేసు ఉంటుందని బెదిరించి భయపెడుతున్నారన్న చర్చ విరివిగా సాగుతుంది . పోలీసులకు ఏ మాత్రం సంభందం లేని సివిల్ తగాదాల్లో కుడా మితిమిరీన జోక్యం చేసుకుంటున్నారన్న అపవాదు ఉంది. అధికారులు ప్రజా పోలీసుగా వ్యవహరించాలని ఉన్నతాధికారులు ఆదేశించిన సూచించిన అవేమి కొంత మంది పోలీసు అధికారులకు పట్టినట్లు లేదు. వచ్చిన అవకాశాన్ని నగదుగా మార్చుకునే ప్రయత్నాల్లో పోలీసులు అధికారులు ఉండటం ప్రభుత్వానికి పోలీసు యంత్రాంగానికి అప్రతిష్ట తెచ్చిపెట్టేలా ఉంది .తమను ప్రశ్నిస్తే కేసులు పెడతారన్న భయంతో అభియోగం మోపబడిన వ్యక్తులు ఎంతో కొంత చెల్లించి భయటపడాలని ప్రయత్నం చేయక తప్పని పరిస్థితి ఏర్పడేలా విమర్శలు ఉన్నాయి. తమకు సంభందం లేనప్పటికీ కొంత మందిని ప్రోత్సహించి సమస్యలు సృస్తించి కేసులు పెట్టించే చర్యలు పోలీసులు చేస్తున్నారన్న అపవాదు కుడా ఉంది . ఇప్పటికైనా పోలీసులు తమ తీరు మార్చుకోకపోతే ప్రభుత్వానికి మచ్చ తెచ్చే అవకాశాలు ఎంతో దూరం లేదు .

## కాళీమాత ఆలయానికి మైక్ సెట్ విరాళం

**మాడుగుల, సెప్టెంబరు 17 జయ జయహే**




మాడుగుల మండలం ఓమ్మలి కాటా జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ కాళికాదేవి ఆలయానికి మాడుగుల కు చెందిన ప్రముఖ వర్తకులు అనకాపల్లి జిల్లా ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు శ్రీనాధు స్వరూప్ చేతుల మీదుగా 25వేల రుపాయిల విలువ చేసే మైక్ సెట్ ను గురువారం ఆలయ గురు స్వామి సేనాపతి శ్రీనివాసరావుకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కోపరేటివ్ అధ్యక్షులు బొద్దపు భాస్కరరావు తాటికొండ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విరాళ దాతలను కమిటీ సభ్యులు అభినందించారు.

# మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత

**మాడుగుల సెప్టెంబరు 17 జయ జయహే**

మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చని వెలుగు ఎపిఎం రమణి కుమారి చెప్పారు. గురువారం మాడుగుల వెలుగు కార్యాలయంలోప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, డిఆర్డిఏ, సర్ఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్యనీ పేర్కొన్నారు. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురవుతున్నారన్నారు. సమాజంలో ప్రజలతో విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలన్నారు. ముక్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రావ్య శృతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే




అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు. ముక్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మబడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 33 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగిందన్నారు. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారన్నారు.ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా, చట్టాలు,బి ఎం ఎస్. ఐ టి పీ ఏ, పి సి ఎం ఏ, పి ఓ సి ఎస్ ఓ సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి వివరించారు. బాలబాలికల పై జరుగుతున్న లైగిక నేరాల గురించి మాట్లాడం జరిగింది పిల్లలతోని మనం ఎలా ఉండాలి మరియు ఎలా రక్షించాలి అనే అంశం పై మాట్లాడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో అంబర్ సింగ్,నీలిమ, సీ సి లు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.



## గణనాథుని లడ్డు వేలంపాట

### రూ. 1.75 లక్షలకు దక్కించుకున్న రాసినేని సోదరులు

**శ్రీకాళహస్తి రూరల్,సెప్టెంబర్ 17,జయజయహే:**

గంగలపూడి గ్రామంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా నిర్వహించిన గణనాథుని పెద్ద లడ్డు వేలంపాట భక్తుల ఉత్సాహం మధ్య రికార్డు స్థాయి ధర పలికింది.గ్రామంలోని టీమ్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ హోరాహోరీ వేలంలో రాసినేని వెంకట్రావు కుమారులు రాసినేని అనిల్,రాసినేని రాజా రూ. 1,75,216 (లక్షా డెబ్బై ఐదు వేల రెండు వందల పదహారు రూపాయలు) పలికి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ వినాయక స్వామివారి దివ్య ఆశీస్సులు,దయ రాసినేని సోదరులతో పాటు వారి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గంగలపూడి గ్రామస్థులు,భక్తులు మరియు యువసేన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17, జయ జయహే**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు కుటుంబ సమేతంగా దర్శించుకున్న తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ అధికారులు దక్షిణగోపురంవద్ద స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేసి దక్షిణామూర్తి సన్నిధి వద్ద వారికి వేదపండితులచే ఆశీర్వదించి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్ బాబు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నిడదవోలులో స్వచ్ఛ-స్వచ్ఛత కార్యక్రమం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నిడదవోలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణ పరిధిలో “స్వచ్ఛ--స్వచ్ఛత కార్యక్రమం” నిర్వహించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు, వీధులు, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, చెత్తను సక్రమంగా నిర్వహించడం, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీమతి టి. కృష్ణవేణి, డీఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షించారు. పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పట్టణంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు.“స్వచ్ఛమైన పట్టణం--ఆరోగ్యవంతమైన ప్రజలు” అనే లక్ష్యంతో ప్రతి పౌరుడు తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని అధికారులు కోరారు. పట్టణ పరిశుభ్రత కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com